


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 7 మే 2024 8 పేజీలు


ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే

## పదిలో ఉత్తమ ఫలితాలు...

### - కలెక్టర్ ముజామిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఉపాధ్యాయులకు కృషి ఫలితంగానే పదిలో ఉత్తమ ఫలితాలు సాధ్యమైనట్లు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పెద్దపల్లి జిల్లాలో అద్భుతమైన ఫలితాలను సాధించామని, జిల్లాలో 7,716 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 7,432 మంది విద్యార్థులు (96.32%) ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ శాఖల అధికా రులు చేసిన కృషి, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం, విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, పౌష్టికాహారం అందిస్తూ మార్నింగ్ వేకప్ కాల్స్, ఇంటి వద్ద ఫాలో అప్ చేయడం వంటి చర్యల ఫలితంగా మంచి ఫలితాలు వచ్చాయని, (మిగతా 2లో)



## ఈవీఎంల కమిషనింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పరిశీలన

2 లో..



## చిన్న నాటి గురువు రమణయ్య ఆశీస్సులు పొందిన కేసీఆర్

**సూర్య జగిత్యాల**

బస్సు యాత్రలో భాగంగా జగిత్యాలలో బస చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాల పట్టణంలోని అరవింద్ నగర్ లో నివాసం ఉంటున్న తన చిన్న నాటి గురువు ప్రముఖ కవి జైశెట్టి రమణయ్య వద్దకు సోమవారం వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. వయో (మిగతా 2లో)



రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి

## ధాన్యం తీసుకొని రావాలి

### - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్




**సూర్య-గోదావరిఖని:**

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ కోరారు. ఈ మేరకు సోమవారం రామగుండం, అప్పన్నపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో (మిగతా 2లో)

దంచి కొడుతున్న ఎండలు...

## విలవిలలాడుతున్న ప్రజలు..

రాష్ట్రంలో అసాధారణ రీతిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు జనజీవనంపై ప్రభావాన్ని చూపుతున్నాయి. ఉదయం 8 గంటల నుండి బాణుడు తన ఉగ్రరూపాన్ని రూపాన్ని దాల్చుతున్నాడు. ఇంటి నుండి కాలు బయట పెట్టాలంటే జనాలు వనికిపో తున్నారు. దంచి కొడుతున్న ఎండల నుండి ఉపశమనం పొందేందుకు నానా తంటాలు పడుతున్నారు ఆహారం కంటే ఎక్కువగా త్రాగునీరు పానీయాలు జ్యూస్ లపై ఆధారపడుతున్నారు.. రద్దీ ప్రదేశాలలో తాగునీటి సౌకర్యాలు, చలువ పందిళ్ళు ఎక్కడ కూడా కానరావడం లేదు..









సూర్య ఫోటోగ్రాఫర్ రంజిత్..

# ఈవీఎంల కమిషనింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల కమిషనింగ్ ను అధికారులు, సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గానికి సంబంధించి, అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలలో మానకొండూర్ నియోజక వర్గానికి చెందిన ఈవీఎంల కమిషనింగ్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల్లో సిబ్బంది నిర్వహిస్తున్న కమిషనింగ్, బ్యాలెట్ పత్రాల ఏర్పాటు, వీవీ ప్యాట్స్ ల్లో సింబల్ లోడింగ్ పై జిల్లా కలెక్టర్ పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీవీ ప్యాట్స్ ల్లో జాగ్రత్తగా సింబల్ లోడింగ్ చేయాలని సూచించారు. ఈవీఎంల కమిషనింగ్ పూర్తయిన తర్వాత ఒకటికి రెండు సార్లు మాక్ పోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. ఈవీఎంలు సరిగా పని చేస్తున్నాయో లేదో చూసుకోవాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కరీంనగర్ నియోజకవర్గంలో 395 పోలింగ్ స్టేషన్లకు బ్యాలెట్ యూనిట్స్ 990, కంట్రోల్ యూనిట్స్ 493, వీవీ ప్యాట్స్ 553 రిజర్వ్ తో కలుపుకొని కేటాయించామని పేర్కొన్నారు. అదేవిధంగా చొప్పదండి నియోజకవర్గంలో 327 పోలీస్ స్టేషన్లకు 820 బ్యాలెట్ యూనిట్స్, 408 కంట్రోల్ యూనిట్స్, 457 వీవీ ప్యాట్స్ రిజర్వుతో కలుపుకొని కేటాయించామని తెలిపారు. అలాగే మానకొండూర్ నియోజకవర్గంలో 316 పోలింగ్ స్టేషన్లకు బ్యాలెట్ యూనిట్లు 794, కంట్రోల్ యూనిట్లు 395, వీవీ ప్యాట్స్ 442 రిజర్వ్ తో కలుపుకొని అలాట్ చేశామని వెల్లడించారు. ఈ మూడు నియోజకవర్గాలకు సంబంధించి న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను సిబ్బంది చేపట్టారని తెలిపారు. ఈ ప్రక్రియ అంతా పకడ్బందీగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. కమిషనర్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ ల్లో భద్రపరుస్తారని చెప్పారు. పోలింగ్ ఒక రోజు ముందు వీటన్నింటినీ పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈవీఎం, వీవీ ప్యాట్స్ ల్లో కమిషనింగ్, సింబల్ లోడింగ్, బ్యాలెట్ పత్రాల ఏర్పాటును జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్లు కనకయ్య, రమేశ్, రాజేశ్, నరేందర్, రాజకుమార్, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలి

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుల పై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనల పై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనల ను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఈ ప్రకటనలో తెలిపారు.

# ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే పది లో ఉత్తమ ఫలితాలు

*(మొదటి పేజీ తరువాయి)*

తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే సంవత్సరంలో సైతం 10వ తరగతి విద్యార్థులపై ముందు నుంచి ప్రత్యేక శ్రద్ధ వహించి మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి అభిరుచుల ప్రకారం ఆశయాలను నిర్దేశించుకోవాలని, వాటి సాధన కోసం నిర్విరామంగా, క్రమశిక్షణతో కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. 10/10 జిపిఎ సాధించిన 6 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, 18 మంది ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను, అధికారులను కలెక్టర్ సన్మానించారు. అదేవిధంగా గుజరాత్ వాదనగర్ లో జరిగే జాతీయ స్థాయి ప్రేరణ శిక్షణకు పెద్దపెల్లి జిల్లా నుండి ఎంపిక కాబడిన అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్, ఓదెల మండలం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని పరిశే అభిజ్ఞ ను సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి పి.ఎం. షేక్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మేరాజ్ మహమూద్, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకొని రావాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రిజిస్టర్లను, రశీదులను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే నమోదు చేసి మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకొని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడీ క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ చెప్పారు. ఆయన వెంట సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తోపాటు సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.

# చిన్న నాటి గురువు రమణయ్య ఆశీస్సులు పొందిన కేసీఆర్

*(మొదటి పేజీ తరువాయి)*

భారంతో అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న వారిని కేసీఆర్ పరామర్శి ంచారు. ఈ సందర్భంగా తాను ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో సిద్దిపేట జూనియర్ కాలేజీలో హిస్టరీ లెక్చరర్ గా తనకు చరిత్ర పాఠాలు నేర్పిన నాటి జ్ఞాపకాలను కేసీఆర్ నెమరు వేసుకున్నారు. ఇంతింతై వటుడింతయై అన్నట్టుగా ఎదిగిన తన ప్రియ శిష్యుణ్ణి చూసిన గురువు రమణయ్య ఎంతగానో సంబురపడ్డారు. తెలంగాణ ప్రజల పట్ల ఆనాటి నుంచి కేసీఆర్ కున్న శ్రద్ధను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. సిద్దిపేట జిల్లా కావాలని 30 ఏండ్ల కిందనే కేసీఆర్ నాటి కేంద్ర మంత్రికి వినతిని అందించిన విషయాన్ని గురువు రమణయ్య గుర్తు చేశారు. ప్రజలను చైతన్యం చేసి ఉద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత నీదేనని తన శిష్యుడు కేసీఆర్ను కొనియాడారు. సాధించిన రాష్ట్రాన్ని అనతి కాలంలోనే అభివృద్ధి చేసి తెలంగాణ ఔన్నత్యాన్ని దేశంలో నిలిపావని మెచ్చుకున్నారు. కష్టాలను నష్టాలను సుఖాలను బాధలను జయాలను అపజయాలను సమ స్థితిలో స్వీకరించడం కేసీఆర్ కు చిన్ననాటి నుండీ అలవాటేనని అదే ఆయన విజయాలకు మూలమని, అదే స్థిత ప్రజ్ఞతను కొనసాగిస్తూ భవిష్యత్తులో విజయాలు సాధిస్తూ తెలంగాణ ప్రజల కన్నీళ్ల తూడ్చడంలో ముందుండాలని, తెలంగాణ ప్రజల సంక్షేమానికి ఇంకా చాలా చేయాల్సి ఉన్నదని తన శిష్యునికి రమణయ్య ఉద్బోధించారు. తనను పరామర్శించడానికి వచ్చిన శిష్యుడు కేసీఆర్ తో పావుగంట పాటు ఇష్టాగోష్టి కొనసాగించారు. అనంతరం గురువు వద్ద మరోసారి ఆశీర్వాదం వీడ్కోలు తీసుకుని తన పదమూడో రోజు బస్సు యాత్రను కొనసాగించేందుకు కేసీఆర్ ముందుకు కదిలారు.

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకొని రావాలి ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రిజిస్టర్లను, రశీదులను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే నమోదు చేసి మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకొని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడీ క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ చెప్పారు. ఆయన వెంట సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తోపాటు సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామానికి చెందిన నేరెళ్ల సంపత్ కుమార్ (43)అనే వ్యక్తి ఆదివారం రాత్రి గ్రామంలో తన మోపెడ్ బండిపై రోడ్డు దాటుతున్న క్రమంలో అతివేగంగా వచ్చిన కారు ఢీకొని తీవ్రగాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**సూర్య, వీణవంక:**

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం నుండి మాజీ వార్డు మెంబర్ తిప్పని అజయ్ గౌడ్, భారతీయ జనతా పార్టీ అదిలాబాద్ బైంసా ఫుల్ టైమర్ గా చేసిన వీర్ల రఘు, గెల్లు అశోక్, తిప్పని సంతోష్, ఆషాడపు వినయ్, రాపర్తి అక్షయ్ కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పంజాల అనూష సతీష్ గౌడ్, చేపూరి రాజు, రాపర్తి రవి లు పాల్గొన్నారు.

# రైతులపై బిజెపికి ప్రేముంటే.... రైతు ఆత్మహత్యలపై కమిషన్ వేయాలి

## - డబుల్ ఇంజన్ సర్కార్ పేరిట రాష్ట్రాల్లో అల్లకల్లోలాలు - బిజెపి గెలిస్తే ప్రజాస్వామ్యం కనుమరుగు

### -రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి

**సూర్య, హుజురాబాద్**

దేశంలో రెండు సార్లు అధికారంలో ఉన్న బిజెపికి రైతులపై ప్రేమ ఉంటే... రైతు ఆత్మహత్యలపై కమిషన్ వేయాలని, వ్యవసాయ రంగానికి అన్యాయం చేసినందుకు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక, తెలంగాణ జాగో వేదిక నాయకులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణానికి టిఎస్డీఎఫ్ జాగో తెలంగాణ ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య బస్సు యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా ఆకునూరు మురళి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి ఎందరో రైతుల ఆత్మహత్యలకు కారణమైన బిజెపి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. వ్యవసాయ రంగానికి సేవలు చేసిన స్వామినాథన్ కు భారతరత్న ఇచ్చి ఆయన సిఫార్సులను పట్టించుకోకపోవడం బిజెపి ద్వందనీతికి నిదర్శనం కాదా అని అన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అన్యాయం చేసి రైతుల గురించి మాట్లాడే అర్హత బిజెపి నాయకులకు లేదని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల చొప్పున 20 కోట్ల ఉద్యోగాలు దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు ఇస్తామని నమ్మ



బలికిన బిజెపి ప్రతి జిల్లాకు ఇప్పటికీ రెండు లక్షల 85 వేల ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన అన్నారు. దేశంలో నిరుద్యోగతను పెంచిన బిజెపి ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు ప్రకటనలు చేస్తుందని అన్నారు. దేశభక్తి గల మన దేశ సైన్యం ఉన్నంతకాలం పాకిస్తాన్ లాంటి చిన్న దేశంతో మనకేలాంటి ప్రమాదం ఉండదని, దేశ సైనికుల సాహసాలను పార్టీ కోసం ఉపయోగించుకునే నీచ సంస్కృతి బిజెపి అని ఆయన అన్నారు.

**- బిజెపి గెలిస్తే ప్రజాస్వామ్యం కనుమరుగు....**

రాజ్యాంగాన్ని, రాజ్యాంగ హక్కులను, ప్రజా స్వామ్యాన్ని బహిరంగంగా అపహాస్యం చేస్తున్న బిజెపిని ఈ ఎన్నికల్లో ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు ఓడించాలని అన్నారు. వేలకోట్ల ఎన్నికల బాండ్లు తీసుకొని కల్తీ మందులు అమ్ముకోవడానికి కంపెనీలకు అనుమతించిన బిజెపి, ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వలేదని అన్నారు. సర్కార్ అంటూ రాష్ట్రాలలో అల్లకల్లోలాలు సృష్టించి ప్రజలు ఎన్నుకున్న ప్రతిపక్ష ప్రభుత్వాలను అక్రమంగా పడగొట్టిన బిజెపి నైతిక విలువల గురించి మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. విదేశీ బ్యాంకుల్లో మూలుగుతున్న నల్లధనాన్ని తీసుకొని వచ్చి ప్రతి ఇంటికి 15 లక్షల రూపా యలు పంచుతామని చెప్పిన బిజెపి బడా బాబులకే మేలు చేస్తుందని అన్నారు. 100 రోజుల కరువు పనికి బడ్జెట్ తగ్గిస్తూ పేదలను మోసం చేస్తున్న పార్టీ బిజెపి అని అన్నారు. మహిళలపై అత్యాచారాలు జరిగిన వారిని నగ్నంగా వీధులలో ఊరేగించిన బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు బిజెపి చేపట్టలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి అదాని, అంబానీలకు కట్టబెడుతున్న బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి రిజర్వేషన్లను తొలగిస్తుందని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ బాధ్యులు ప్రొఫెసర్ కే. లక్ష్మీనారా యణ, ప్రొఫెసర్ పద్మజ షాహ, ఎన్నారై రాయదాస్, న్యాయవాది గడ్డం ఝాన్సీ, పలువురు ప్రజాస్వామ్యవాదులు పాల్గొన్నారు.



## తోటి స్నేహితుల ఔదార్యం

**సూర్య, వీణవంక**

తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు అనారోగ్యానికి గురై అకాల మరణం చెందడంతో అతని కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల ప్రకారం... వీణవంక మండల కేంద్రానికి చెందిన రాంపల్లి సాయికుమార్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (1996 - 97 పదవ తరగతి బ్యాచ్) చదువుకున్నాడు. సాయి కుమార్ కు భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సాయి కుమార్ అనారోగ్యానికి గురై మృతి చెందడంతో వారి కుటుంబానికి అండగా నిలవాలని తోటి స్నేహితులు అందరూ కలిసి రూ. 51,500 లు జమ చేసి సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు తిరుమల దేవి, రాధాకృష్ణ, సంపత్, శంకర్, డా. తిరుపతి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన మరో 4గురు మాజీ సర్పంచ్‌లు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలోని వెదురుగట్ట, రేవెల్లి, కోనేరుపల్లె, చిట్యాలపల్లి గ్రామాల మాజీ సర్పంచులు పంతంగి ప్రభాకర్, కొత్తూరు శంకరయ్య, గజ్జెల సునీత, ఎన్నం మనోహర్ తదితరులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంటు అభ్యర్థి రాజేందర్ రావు గెలుపు కోసం కష్టపడాలని, పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మునిగాల సుధాకర్ గౌడ్, పురం రాజేశం, చిలుక సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.




## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హరికిషన్

**సూర్య, హుజురాబాద్**

బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా హుజురాబాద్ పట్టణానికి చెందిన రాయబారం హరి కిషన్ ను నియమించినట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్లి అయిలేష్ యాదవ్ తెలిపారు. బీసీ ల ఐక్యత కోసం కృషి చేస్తానని, నాపై నమ్మకముతో నన్ను నాకు పదవి ఇచ్చినందుకు నాయకులకు హరికిషన్ కృతజ్ఞతలు తెలిపారు.

## సారంగాపూర్ ఎస్ఐగా దత్తాద్రి

**సూర్య జగిత్యాల**



సారంగాపూర్ ఎస్ఐగా దత్తాద్రి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ తిరుపతి పోలీస్ స్టేషన్ ఆవరణలో నుండి గంజాయి దొంగతనం కు బాధ్యున్ని చేస్తూ ఇటీవల ఉన్నతాధికారులు సస్పెండ్ చేయగా ఇంచార్జి ఎస్ఐగా బీర్పూర్ ఎస్ ఐ గౌతం పోత్రూ కొనసాగారు. జగిత్యాల సిసిఎస్ ఎస్ఐ దత్తాద్రి ని సారంగాపూర్ ఎస్ఐగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ నియమించగా ఆయన బాధ్యతలు చేపట్టారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య, హుజురాబాద్**

విద్యుత్ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్ కో ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ అన్నారు. సోమవారం విద్యుత్ భద్రత వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు ప్రమాదాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎర్త్ రాడ్, హెల్మెట్, గ్లౌసెస్, టెస్టర్ తదితర పరికరాలు వాడాలన్నారు. ప్రతి ఒక్క క్షేత్రస్థాయి సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిరంతరమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈలు విజయేందర్ రెడ్డి, ఎస్. లక్ష్మారెడ్డి, ఎస్ఏవో రాజేశం ఏడిఈలు పి. శ్రీనివాస్, సిహెచ్ రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, హుజురాబాద్ ఏఈలు వీరాచారి, శ్రీనివాస్ గౌడ్, డివిజన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ప్రయోగాత్మక విద్యను నేర్చుకోవాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

విద్యార్థులు చదువులో ప్రయోగాత్మక విద్యను నేర్చుకోవాలని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. సోమవారం సింగపూర్ లోని కిట్స్ ఐఏస్టీఈ, మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో ఆన్ ఆర్డీ నో ఫర్ బిగినర్స్ అనే అంశంపై సెమినార్ ప్రారంభం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఒకదానితో ఒకటికి పరికరాలను అనుసంధానం చేసి ఎన్నో గృహోపకర పరికరాలను పారిశ్రామిక వస్తు ఉత్పత్తి యంత్రాలను తయారు చేస్తున్నారని, వాటి పని విధానం నేర్చుకోవడం వలన విద్యార్థికి ప్రాక్టికల్ పరిజ్ఞానం వస్తుందని అన్నారు. శిక్షకుడి చెప్పే ప్రతి విషయాన్ని విద్యార్థులు గమనించాలన్నారు. వాటిని చదువులో




ఉపయోగించి మెరుగైన ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈటుఈ సంస్థ ప్రతినిధి అనిల్, ముదులాకు డీన్ డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, డీన్ డాక్టర్ యోగేష్ పుండలిక్, డాక్టర్ వి. రాజేశ్వర రావు, డాక్టర్ జి. మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్, తీగల వంతెన పైనుండి కిందికి దూకి సోమవారం గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. కరీంనగర్ రూరల్ పోలీసు వారు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మార్చురీ నందు భద్రపరచనైనది.ఇట్టి మగ వ్యక్తి (వయసు అందాజా 35-40 సం?? లు ఉండవచ్చు.) శరీరముపై తెలుపు రంగు చొక్కా ,నలుపు రంగు ప్యాంటు కలదు. నుదుటి /ఎడమ కన్ను బొమ్మ పై భాగంలో గాయానికి సంబంధించి ఏడు కుట్లు వేయబడి ఉన్నవి.ఇట్టి వ్యక్తి కి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషను సంప్రదించవలసిన నెంబర్లు 8712670764, 8331940590 వివరాలు తెలుపగలరని పోలీసులు తెలిపారు.


**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయు నది ఏమనగా, మా క్లయింట్ శ్రీమతి వెల్ది సుకన్య భర్త: వెల్ది మహేష్, నివాసం ఇ.నెం. 10-7-89, బి.వై. నగర్, సిరిసిల్ల పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారు తన భర్త మరియు తను ఇరువురు ఉమ్మడిగా కొనుగోలు చేసిన ఆస్తులు:

1) ఇంటి నెంబరు 10-7-89 గల నివాసగృహం (266.66 చ" గజాలు) బి.వై. నగర్, సేల్ డీడ్ నంబర్ 1837/2007 ద్వారా కొనుగోలు చేసినది. 2) ప్లాట్ నెం. 78 సర్వే నెం. 40 విస్తీర్ణం 317.75 చ" గజాలు వివేకానంద కాలనీ,తంగళ్ళపల్లి గ్రామంలో కలది దస్తావేజు నెం. 981/2018 ద్వారా కొనుగోలు చేసినది. 3) 167 చ" గజాలు (ఓపెన్ ప్లాట్) సర్వే నెం. 1522, శాంతినగర్, సిరిసిల్లలో గలది. దస్తావేజు నెం. 3145/2021 ద్వారా కొనుగోలు చేసినది. ఇట్టి ఆస్తు లలో నా క్లయింట్ తనకు రావలసిన వాటా కోసం ప్రిన్సి పల్ జూనియర్ సివిల్ జడ్జి గారి న్యాయస్థానంలో ఓ.ఎస్ .నెం. 10/2024 కేసు వేసింది. ఇట్టి కేసు న్యాయ స్థానం విచారణలో ఉండగానే వెల్ది మహేష్ తనకు హక్కు లేనప్పటికీ, మోసపూరితంగా ఇతరులకు అమ్ము టకు ప్రయత్నం చేస్తున్నట్టుగా తెలిసింది. కావున పై ఆస్తులను కొనుగోలు చేస్తే,అట్టి కొనుగోలు చెల్లనేరదు. వారికి ఎటువంటి హక్కులు సంక్రమించవు. ఇట్టి ఆస్తు లను కొనుగోలు చేసి మోసపోకూడదనే సదు ద్దేశంతో ఈ ప్రకటనను మా క్లయింట్ సూచనల మేరకు ఇవ్వ నైనది.

ఇట్లు
**కోడం సురేష్,**
**ఆడెపు వేణు**
న్యాయవాదులు, సిరిసిల్ల
ఫోన్-9346126222



# సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 7 మే 2024



# ట్రాక్టర్ లో డిసిల్ కు బదులు పెట్రోల్ పోసిన బంక్ సిబ్బంది

**- బంకులోనే ట్రాక్టర్ ను వదిలి వెళ్ళిన యాజమాని - బంకు వద్ద ట్రాక్టర్ యజమాని ఆందోళన**

**సూర్య,రాయికల్**

డిసిల్ ఫిల్లింగ్ చేసుకోవడానికి వచ్చిన ఓ ట్రాక్టర్ లో పెట్రోల్ ఫిల్లింగ్ చేయడంతో,బంక్ యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధిత రైతు ఆందోళన చేపట్టిన సంఘటన రాయికల్ పట్టణంలోని జగిత్యాల రోడ్ లో ఉన్న ఓ పెట్రోల్ బంకు లో చోటు చేసుకుంది.బాధిత రైతు కుర్మ మల్లారెడ్డి మాట్లాడుతూ తన ట్రాక్టర్ లో డీజిల్ కు బదులు పెట్రోల్ ఫిల్లింగ్ చేసిన విషయం తనకు తెలుపకుండానే,ఫిల్లింగ్ చేసిన పెట్రోల్ ను బంకు సిబ్బంది తొలగించే క్రమంలో తన మిత్రుడు ఒకరు సమాచారం ఇవ్వడంతో బంకు వద్దకు వెళ్ళి చూడగా,తన ట్రాక్టర్ నుండి పెట్రోల్ తొలగించి, స్థానిక ట్రాక్టర్ షో రూం మెకానిక్ తో రిపేర్ చేయడానికి ప్రయత్నించారని ఆవేదన వ్యక్తంచేశారు.బంకు సిబ్బందితో రైతు మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ దాదాపు రెండు గంటల పాటు బంకు వద్ద సిబ్బంది,యాజమాన్యం తో తన ట్రాక్టర్ చెడిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది ఇరువురికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.కానీ ట్రాక్టర్ యజమాని సంబంధింత అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన బంకు సిబ్బంది తీరుపై విచారణ జరిపి,బంకు పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆవేశంలో సిబ్బందిపై మండిపడిన విషయం వాస్తవమేనని,తాను లోన్ తీసుకుని ట్రాక్టర్ కొనుగోలు చేసి నెల నెలా ఈఎంఐ కడుతున్నాని,ఇలా ఎందుకు డీజిల్ కు బదులు పెట్రోల్ ఫిల్లింగ్ చేశారని ప్రశ్నిస్తే, యాజమాన్యం షరామామూలే అన్నట్లుగా వ్యవహరించడమే కాకుండా బయటి వ్యక్తులతో



ఫోన్ చేపిస్తూ బేరసారాలకు దిగారని,తనపై పోలీసు కేసు పెడతానని బెదిరించినట్లు మల్లారెడ్డి మీడియాతో వాపోయారు.ఈ విషయం పై బంకు యాజమాన్యం ను వివరణ కోరగా సిబ్బంది నిర్లక్ష్యం వల్ల డీజిల్ కు బాధలు పెట్రోలు ట్రాక్టర్లు పోసిన విషయం వాస్తవమేనని, కానీ ట్రాక్టర్ యజమాని తన ఇష్టం వచ్చినట్లు సిబ్బందితో దురుసుగా ప్రవర్తించారనీ,తమ పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ,తమ సిబ్బంది వల్ల పొరపాటు జరిగడం వల్ల సంబంధిత ట్రాక్టర్ కు ఏలాంటి రిపేర్ అయినా పూర్తి ఖర్చును భరిస్తామని తెలిపారు. ప్రస్తుత రిపేరుతోపాటు మూడు నెలల లోపు ఎలాంటి రిపేరు జరిగిన పూర్తి ఖర్చులు భరిస్తామని బంకు యజమాని బాధిత రైతుకు తెలిపినట్లు పేర్కొన్నారు.కానీ ట్రాక్టర్ యజమాని మాత్రం బంకు లోనే ట్రాక్టర్ ను వదిలి వెళ్ళాడు.



## బానుడి ప్రతాపం తో నిర్మానుష్యంగా రోడ్లు

**సూర్య జగిత్యాల**

బానుడి ప్రతాపంతో రోజురోజుకు ఉష్ణోగ్రతలు తీవ్ర తరమవుతున్నాయి. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం 10 గంటలకె రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. ఈ వేసవి సీజన్లో తొలిసారిగా సోమవారం జగిత్యాల జిల్లాలోని వెల్గటూరులో 47.1 డిగ్రీల సెల్సియస్, ఇబ్రహీంపట్నం మండలం గొదురు లో 46.8, రాయికల్ మండలం అల్లిపూర్ లో 46.1, ధర్మపురి మండలం బుదేష్ పల్లి లో 45.1, బీర్పూర్ మండలం కొల్వాయిలో 46.1 నమోదు అయినట్టు అధికారులు తెలిపారు.



## నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం వైద్యులు, వైద్య సిబ్బందిపై జరిగిన దాడికి నిరసనగా సోమవారం కోరుట్ల ఐఎంఏ, రాష్ట్ర హెచ్ ఆర్‌డిఏ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ ప్రభుత్వ వైద్యునికి వైద్య సిబ్బందికి సంఘీభావం తెలిపారు. అలాగే దాడి చేసిన నిందితుల్ని పట్టుకొని శిక్షించాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు .అనంతరం వైద్యులు మాట్లాడుతూ వైద్యులపై దాడి చేసి వారి పైన పెట్రోల్ పోసి నిప్పంటించే ప్రయత్నం చేసిన నిందితులను పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని లేనియెడల బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా చలో కోరుట్ల అనే నినాదంతో రిలే నిరాహార దీక్షను చేపడుతామని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్షకురాష్ట్రవ్యాప్తంగా హెచ్ఆర్డీఏ కౌన్సిల్ సభ్యులతో పాటు ఐఎంఏ సభ్యులు వైద్యులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రేగొండ రాజేష్, దిలీప్ రావు, రమేష్, కిరణ్, మనోజ్ కుమార్, జగదీశ్వర్, విశాల్ సునీత రాజ్ కుమార్ రాణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త గుంటుక రాజు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**-పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి**

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుంటుక రాజు సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ , ఉపాధ్యక్షులు ఎంఏ నయీం, మ్యాకల నర్సయ్య ,చిటిమెల్లి రంజిత్ గుప్త ,దువక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## కెసిఆర్ కు ఘన స్వాగతం పలికిన కోరుట్ల ప్రజలు

**సూర్య -కోరుట్ల**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సోమవారం జగిత్యాల నుండి నిజామాబాద్ లో ప్రచా రామ్ నిమిత్తం బయలు దేరగా కోరుట్ల నియోజకవర్గంలో ప్రవేశించే మోహన్ రావు పేట గ్రామంలో కెసిఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టి పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే కోరుట్ల పట్టణంలోని సాయిబాబా దేవాలయము నుండి ప్రజలు కేసీఆర్ కు పూల వర్షం కురిపిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు అభివాదం తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు. కెసిఆర్ వెంట బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు ఉన్నారు.

## మండల విద్యాధికారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**- జిల్లా కలెక్టర్ కు పి ఆర్ టి యు టి ఎస్ నేతల వినతి**

**సూర్య జగిత్యాల**



ఎన్నికల విధుల్లో పాల్గొంటూ ఈనెల 4వ వడదెబ్బతో మరణించిన వెల్గటూరు, ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి మండలాల మండల విద్యాధికారి బత్తుల భూమయ్య కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 18 నుండి పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధుల్లో స్టాటిస్టికల్ సర్వేల్లియన్స్ టీం సభ్యులుగా విధులు నిర్వహిస్తూ ఎండవేడికి తట్టుకోలేక వడదెబ్బ గురై ఈనెల 4న మరణించిన మండల విద్యాధికారి భూమయ్య కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అమర్నాథ్ రెడ్డి, ఆనందరావు లు కలెక్టర్ ను కోరారు.



## పెగడపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**


తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెగడపల్లి మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటయింది. అధ్యక్షునిగా కాసం శ్రీనివాసరెడ్డిని సభ్యులు ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు, జిల్లా అధ్యక్షులు ఎన్. జైపాల్ ల ఆధ్వర్యంలో సమావేశమైన జర్నలిస్టులు పలు సమస్యలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా కాసం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముల్క రాజేశం, కోశాధికారిగా గొల్లపల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులుగా ఆడెపు శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గా అమ్ముల మల్లేశం, సహాయ కార్యదర్శిగా క్యాస గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా ఎలగొండ వెంకటరమణ, ఉప్పులంచ శ్రీనివాస్, బాల్సాని శ్రీనివాస్, రాచర్ల స్వామి లను యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టుల సంక్షేమానికి, వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి మండలంలోని వివిధ నాయకులు, అధికారులు యూనియన్ రాష్ట్ర,జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## మల్యాల లో పి.హెచ్.సి సిబ్బంది నిరసన

**సూర్య మల్యాల**

కోరుట్ల సి హెచ్ సి లో ఆసుపత్రి సిబ్బందిపై దాడి చేసి వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని నిరసిస్తూ సోమవారం మల్యాల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పి హెచ్ సి సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ మౌనిక పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 7 మే 2024


# అవగాహన ఉన్నోళ్లకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తరు

**- స్థానికేతరులు పదవులను పోస్టులా వినియోగించుకుంటాండ్లు - రెండు జిల్లాల్లో మూడు పంటలకు సాగునీరు అందించేలా కృషి చేస్తా**

**- పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెసర్ నతానియల్**

**సూర్య మంథని**

ఈ ప్రాంతంపై అవగాహన, పట్టు ఉన్నోళ్లకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తారని పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెసర్ నతానియల్ అన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ వాసినని, ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగిన తాను ఈ ప్రాంతంలో ఉపాధ్యాయుడిగా, హెచ్‌ఎం, మండల విద్యాధికారిగా సేవలు అందించానని తెలిపారు. ప్రజా సేవ చేయాలని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే ఆకాంక్షతో పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. తనకు పెద్దపల్లి ఎంపీగా అవకాశం కల్పిస్తే అనేక అభివృద్ధి సేవలు అందిస్తానన్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణాలో లేని విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తానని, అలాగే మంచిర్యాలలో



హైకోర్టు బెంచ్, మెడికల్ కళాశాల, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానన్నారు. రెండు జిల్లాలను ఆనుకుని గోదావరినది ప్రవహిస్తోందని, ఈ క్రమంలో రెండు జిల్లాల్లోని రైతులు మూడు పంటలు తీసుకునేలా సాగునీరు, త్రాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఈ ప్రాంతంలో అనేక సహజ వనరులు ఉన్నాయని, ప్రస్తుతం వాటిని ఇతర ప్రాంతాలకు తరలించుకుపోవడంతో ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికేతరులకు అవకాశాలు కల్పించడం మూలంగా వారు పదవులను పోస్టుల్లా బావించి వ్యక్తిగతంగా ప్రయోజనాలు పొందుతూ ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యంగా వదిలివేస్తున్నారని ఆయన వివరించారు. తాను అలా కాకుండా ఈప్రాంతంలోని ఇసుక, గ్రానైట్, బొగ్గు, నీరులాంటి సహజ వనరులను ఉపయోగించి ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో పరిశ్రమలు ఉండటం మూలంగానే భూముల విలువలు పెరుగుతున్నాయని, ఇదే క్రమంలో ఇక్కడ ఇండస్ట్రీలు ఏర్పాటు అయితే భూముల విలువలు పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తనకు పెద్దపల్లి ఎంపీగా అవకాశం కల్పిస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తానని, సీరియల్ నంబర్ 41 బకెట్ గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రెడ్డి సంఘం అధ్యక్షులు కర్రె మహేందర్‌రెడ్డి, వాసాల జాన్, ఈర్ల సదానందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన గడ్డం భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రూ 10 వేలు పంపించగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే గ్రామానికి చెందినఅవునూరి పవన్ అనే బాలుడు క్యాన్సర్ తో బాధపడుతున్న వారిని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఎనగంటి నవీన్ కాంగ్రెస్ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో గాయపడిగా ఖర్చులు నిమిత్తం రూ 10 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వివిధ కారణాలతో బాధపడుతున్న నిరుపేదలకు అండగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అండగా నిలుస్తున్నారన్నారు. కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు శివరామకృష్ణ,నాయకులు సబ్బని రాజమల్లు, మాదాసి సతీష్, రహీం, లక్ష్మణ్, సురేష్, గోవర్ధన్,తదితరులు ఉన్నారు.



## నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ సదాశయ ఫౌండేషన్ లైన్స్ క్లబ్, సాయి భక్తులు ఆధ్వర్యంలో అతి నిరుపేద కుటుంబాలకు సత్య సాయి ఆశయం మేరకు బియ్యంతో పాటు 18 నిత్యావసర వస్తువులు ( ఒకరికి నెలకు సరిపడా )ఆరు కుటుంబాలకు మానవసేవే మాధవసేవగా అందజేసినట్లు సదాశయ ఫౌండేషన్ గౌరవ సలహాదారుడు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్, నరసింహ చారి , దేవరెడ్డి, కే. రాజ మహేందర్ రెడ్డి, లింగమూర్తి, సాయి, , సీతారాం, లక్ష్మినారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు

## చిరుతల రామాయణ ప్రదర్శనకు విరాళం

**సూర్య జూలపల్లి**

మండలంలోని వడ్కాపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న చిరుతల రామాయణం కార్యక్రమానికి కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు గోపగాని సారయ్య రూ.5000 అబ్బాపూర్ ఎంపిటిసి సభ్యులు దండె వెంకటేశ్వర్లు రూ.1000 జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జెట్టి సతీష్ ద్వారా పంపించగా ఆయన సోమవారం చిరుతల రామాయణ నిర్వహణ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బల్ల సత్తయ్య, కనకట్ల కనకయ్య,బొల్లపల్లి అంతయ్య,గుమ్మడి స్వామి,దావర్ల రాజయ్య, కనకట్ల శంకరయ్య,తోటపల్లి ఆంజనేయులు. మార్క సత్తయ్య. ఆకుల కుమార్,కనికరెడ్డి సంపత్. రామాయణ సభ్యులు పాల్గొన్నారు.



## ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని...పని సమయాల్లో మార్పులు చేయాలి

**-బిఎంఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని...పని సమయాల్లో యాజమాన్యం మార్పులు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) యూనియన్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ డిమాండ్ చేశారు. సింగరేణి జాతీయ సంపదను తీసే క్రమంలో కార్మికులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రతి సంవత్సరం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని షిఫ్ట్ సమయాల్లో మార్పు చేసుకుని కార్మికులకు వేసవికాలంలో ఇచ్చే పరిష్కార మార్గంలో దిశగా మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, షిఫ్ట్ సమయాలు ఉదయం 6.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, సాయంత్రం 5.00 గంటల నుంచి రాత్రి 11.00 గంటల వరకు పని వేళల మార్పిడికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని, కార్మికుల ఆరోగ్యానికి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్తున్న సింగరేణి యాజమాన్యం ఆచరణలో సాధ్యమయ్యే పరిష్కార మార్గం ఆలోచించాలని కోరారు.



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలి

**- ఏసీపీ జి. కృష్ణ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పెద్దపల్లి %=ఞూ% కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు ను పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ఎస్ఐ లు లక్ష్మణ్, మల్లేష్, ఓంకార్ యాదవ్, శ్రీధర్, సత్యనారాయణ లు వినియోగించుకున్నారు. ఈ సందర్భం గా ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.



## వికలాంగులకు అన్నదానం....

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి పట్టణంలో స్ఫూర్తి దివ్యాంగుల కేంద్రంలో కీర్తిశేషులు పెండ్యాల కనకయ్య జ్ఞాపకార్థంగా భార్య పెండ్యాల పోచమ్మ మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. వారి వెంట కుమారులు పెండ్యాల. సదయ్య, సంపత్,అజయ్,కూతురు సంధ్య , అల్లుడు సారయ్య కనకయ్య బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మీర్జంపేట వాసికి డాక్టరేట్ అవార్డు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన ఉయ్యాల బాలకృష్ణ హైదరాబాద్ ఇబ్రహీంపట్నంలోని గురునానక్ విద్యాసంస్థలు ఫార్మసీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. పరిశోధక విద్యార్థిగా ఫైటో కెమికల్స్ పైన పరిశోధన మరియు ఎంపిక చేయబడిన ఔషధ మొక్కల నుండి మానసిక ఒత్తిడి తగ్గించేందుకు శక్తి నిర్ధారణ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను అన్నామలై యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు . ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ ,ఎండి హెచ్.ఎస్ సైనీ ముఖ్యఅతిథి ప్రొఫెసర్ అనిల్ డి సహస్ర బుద్ధి, డైరెక్టర్ కె వెంకటరావు జాయింట్ డైరెక్టర్ పి .పార్థసారథి, ప్రిన్సిపాల్ షేక్ హసన్ రషీద్ లు బాలకృష్ణను అభినందించారు.





# హిందువుల మనోభావాలను దెబ్బతీయద్దు...

**- రెడ్డబోయిన గోపి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో కట్ట మైసమ్మ దేవాలయం ఆనుకొని మూత్రశాలలు ఉండటం వల్ల హిందువుల భక్తుల మనోభావాలు దెబ్బ తింటున్నాయని వాటిని ప్రజల సౌకర్యార్థం పక్కనే ఉన్న కాళీ ప్రాంతానికి తరలించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని వెంటనే వాటిని తరలించి హిందువుల మనోభావాలను రక్షించాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల కట్ట మైసమ్మ దేవాలయం వద్ద దేవాలయం ఆనుకుని మూత్రశాలలు నిర్మించిన ప్రాంతాన్ని బిజెపి నాయకులు పరిశీలించి మాట్లాడారు.ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ సిరిసిల్లలో హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఏ కార్యక్రమాలైనా తాము అధికారులు ప్రజల ముందు ఉంచుతున్నామని వాటిని పరిశీలించి హిందువుల మనోభావాలను రక్షింఛాల్సిన బాధ్యత ఉందని అందులో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన కట్ట మైసమ్మ దేవాల యం వద్ద భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లిం చుకుంటారని భక్తులు దేవాలయం చుట్టూ తిరగ డానికి అనుకూలంగా ఖాళీ స్థలం లేకుండా దేవా లయం అనుకుని మూత్రశాలలు నిర్మించి హిందు వుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మూత్రశాలలను ఇతర ప్రాంతానికి తరలించి ప్రజల సౌకర్యార్థం నిర్మించాలని గతంలో పలుసా ర్లు విన్నవించిన మున్సిపల్ అధికారులు పట్టించు కోకపోవడం శోచనీయమని ఇకనైనా అట్టి మూత్రశాలలను తరలించి భక్తులకు సౌకర్యార్థం కట్ట మైసమ్మ దేవాలయం ప్రాంతం అనువుగా ఉండేలా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యం లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## ప్రచార ఖర్చు వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

**-పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎన్నికల ప్రచారం నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో పకడ్బందీగా నమోదు చేయాలని పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా అన్నారు. సోమవారం పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై అభ్యర్థులతో రెండవ దశ సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రచార నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో 3 సార్లు అభ్యర్థులతో ఎన్నికల ఖర్చులపై రివ్యూ నిర్వహించడం జరుగుతుందని , తదుపరి సమావేశం మే 11 నాడు నిర్వహిస్తామని అన్నారు. ఎన్నికల ఖర్చుల వివరాల పరిశీలన కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న 42 మంది అభ్యర్థులలో నేడు 36 మంది అభ్యర్థులు/ ఏజెంట్లు హాజరయ్యారని, సమావేశానికి హాజరు కాని అభ్యర్థులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, తదుపరి సమావేశానికి తప్పనిసరిగా అభ్యర్థులు లేదా ఏజెంట్లు హాజరు కావాలని, ఎన్నికల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఈ-సెట్ పరీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ స్టేట్ ఈ-సెట్ ప్రవేశ పరీక్ష సోమవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా ముగిసింది. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన అనంతరమే హాల్లోకి అనుమతించారు. పరీక్షకు 150 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనారని, 148 మంది పరీక్ష రాసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఏ ఒక్కరు పరీక్షకు ఆలస్యంగా హాజరు కాలేదన్నారు. రామగిరి పోలీసులు బందోబస్తు నడుమ ప్రవేశ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా సాగింది.

## ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని వరి కుప్ప దగ్ధం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన రైతు ఎలువాక సంపత్ కుమార్ కు చెందిన వరి కుప్పకు సోమవారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని పూర్తిగా దగ్నం అయింది. నాగేపల్లి శివారులో రెండు ఎకరాలు భూమి లో మిషన్ తో కోయించగా బురద ఉండడం వలన కుప్ప పెట్టడం జరిగింది. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని దగ్ధం అయి 20 బస్తాల వడ్లు బూడిది పాలవడంతో సుమారు 50 వేల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఏలువాక సంపత్ కుమార్ కోరారు.

## ఐటి మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని మైదం బండ గ్రామపంచాయతీకి మాజీ ఎంపీటీసీ చెల్కల లింగభవాని సుధీర్ తన అనుచరులతో కలిసి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో భారాసా నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు సొంత గ్రామం ధన్వాడలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న జన రంజక పాలనకు ఆకర్షితులమయ్యామని అభివృద్ధిలో తమ వంతు కృషి చేయడానికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.మాజీ ఎంపీటీసీ చెల్కల లింగ భవాని సుధీర్ వెంట ఆయన అనుచరులు పోతారం గ్రామం వడ్డెర సంఘం పెద్ద మనుషులు ఉప్పు కుమార్ ఒల్లెపు మొగిలి,చింతల మొగిలి,బండ ఓదెలు,జంగపల్లి రవి,చల్ల కనుకయ్య తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్రావు,ముత్తారం మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుచ్చంరావు,చెల్కల జితేందర్ యాదవ్,మేకల ఓదేలు,నెత్తెట్ల కొమురయ్య, చెల్కల ఓదెలు,సంగెం వెంకట్రాజం,చెల్కల కిషన్,చింతల అనిల్,బత్తుల రాజయ్య, చెల్కల కాంతయ్య,చెల్కల సుకుమార్,బండ సది, ఇట్టం గట్టయ్య,బత్తుల మల్లేష్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా యూనియన్ బలోపేతానికి కృషి చేస్తాం

**- జిల్లా అధ్యక్షులు కేశెట్టి విక్రమ్,ఉపాధ్యక్షులు గీస సురేష్**

**సూర్య జూలపల్లి/ ఎలిగేడు**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల జిల్లా యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో కేశెట్టి విక్రమ్, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన జూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో గీస సురేష్ లను సోమవారం ఎలిగేడులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.జిల్లా యూనియన్ కీలక పదవుల్లో ఉమ్మడి జూలపల్లి మండలానికి చెందిన ఇద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గర్వకారణంగా భావిస్తున్నామని ఎలిగేడు,జూలపల్లి సహకార సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,ఉ ధ్యక్షులు కేశెట్టి విక్రమ్,గీస సురేష్ మాట్లాడుతూ మాపై ఎంతో నమ్మకంతో మమ్ములను ఎన్నుకున్న జిల్లా యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి రైతుల ఆర్థిక బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ప్రచార కార్యదర్శి నర్ర ప్రభంజన్ రెడ్డి,డైరెక్టర్ కల్వల కిరణ్, డైరెక్టర్ కందుల శంకర్ ధూళికట్ట సీఈవో బద్దం రవీందర్ రెడ్డి, సుద్దాల సీఈవో,పెర్క సతీష్ ఎలిగేడ్ సిబ్బంది నరేష్, శ్రీనివాస్, బాలకృష్ణ, జూలపల్లి సిబ్బంది గుండు కరుణాకర్, ఎల్పుగొండ శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ అన్నారు.సోమవారం సిరిసిల్ల ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిరిసిల్ల ఉద్యమాన్ని నిరాకరిం చిన కేటీఆర్ ఉద్యమం తీవ్రం కావడంతో ఓట్లు రావని భయంతో మద్దతు పలికాడని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను పోరాడి సాదించుకున్నా మనీ,జిల్లాలను ఎత్తి వేస్తారని బీఆర్ఎస్ నేతలు అంటున్న మాటల్లో నిజం లేదని అన్నారు.అసత్య ప్రచారాలు చేయడం బిఆర్ఎస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడి పోతామనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు కొత్త డ్రామాలకు తెరలేపారని ఆరోపించారు.ఎమ్మెల్యే కేటీఆర్ సూచనల ప్రకారమే కొందరు గులాబీ నేతలు అసత్య ప్రచారాలకు తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా ఏర్పాటు కోసం ఉద్యమాలు చేసినం, జైలుకు పోయినమని జిల్లా సాధన సమితి ఉద్యమకారులు సోమిశెట్టి దశరథం అన్నారు. జిల్లా ఏర్పాటు కోసం పార్టీలకు,కుల,మతాలకు అతీతంగా,రాజన్నసిరిసిల్ల జిల్లా ఏర్పాటు కోసం పోరాడామని అన్నారు.జిల్లా ఏర్పాటు ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిన్నమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.జిల్లా కోసం పోరాటం చేస్తే ఉద్యమానికి తలొగ్గి జిల్లాను ఏర్పాటు చేశారని,బీఆర్ఎస్ పాలనలో ప్రతి మాట అబద్ధమే అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడినా మాటలను వక్రీకరించి అసత్య ప్రచారాలకు గులాబీ నాయకులు పాల్పడుతున్నారని అన్నారు.పద్మశాలిలా పొట్ట కొట్టి వాళ్ళ శ్రమ దోచుకున్న వ్యక్తి కేటీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు బైరినేని రాము,లింగంపల్లి మదుకర్, కంసాల మల్లేశం,గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్,కటకం రాజశేఖర్,పోకల సాయి,భరత్,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి వైద్య సిబ్బంది నిరసన

**సూర్య,రాయికల్**



కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై దాడి చేసి డీజిల్ పోసి కాల్చి చంపేందుకు ప్రయత్నించిన అమానుష చర్యను నిరసిస్తూ రాయికల్, ఒడ్డెలింగాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు దరించి నిరసన వ్యక్తం చేశారు. రాయికల్ సామాజిక ఆసుపత్రి డాక్టర్ లు,స్టాఫ్ నర్సులు,ఇతర సిబ్బంది ఒడ్డలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ అనాగరిక చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామనీ,నిందితులందరినీ వెంటనే అరెస్టు చేసి,నాన్ బెయిలబుల్ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చ్తేశారు. ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ రవి, ఉదయ్ కుమార్,శశికాంత్ రెడ్డి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్, సిహెచ్ఓ ప్రమీల, హెచ్ ఈ ఓ శ్రీనివాస్,సూపర్వైజర్ శ్రీధర్,ఏఎన్ఎంలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కేసిఆర్ బస్సును తనిఖీ చేసిన పోలీసులు

**సూర్య జగిత్యాల**



పార్లమెంట్ ఎన్నికల ప్రచా రంలో భాగంగా సోమ వారం బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జగి త్యాల నుండి నిజామాబాదు రోడ్ షోకి వెళ్తున్న క్రమం లో జగిత్యాల రూరల్ మండలం చెల్గల్ వద్ద పోలీసులు బస్సు ఆపి తనిఖీ చేశారు. ఎఫ్ ఎస్ టి జగిత్యాల ఇంచార్జ్ విజేందర్ రావు, పోలీసులు కలిసి తనిఖీ చేసి పంపారు. తనిఖీ కి కేసిఆర్ సహకరించినట్టు వారు పేర్కొన్నారు.

## నేడు సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా ఆలయంలో నేడు వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పోతరాజు రవి సోమవారం రోజున జరిగిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయము ఆరు గంటలకు గణపతి అంగపూజ తో ప్రారంభమై మధ్యాహ్నం సత్యనారాయణ స్వామి వ్రతంతో వేద పండితులు పూజల కార్యక్రమాలతో ముగుస్తుందని ఇట్టి కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం కూడా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.



ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
మంగళవారం 7 మే 2024 

# ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళ ప్రదర్శనలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు విశిష్టతను తెలియజేస్తూ తెలంగాణ సాంస్కృతిక సారజ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో కళా ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళాబృందం ఓటు హక్కు వినియోగం పై పట్టణంలో ప్రజలను చైతన్యపరిచారు. సిరిసిల్ల పట్టణం లోని గణేష్ నగర్ లో తెలంగాణ



సాంస్కృతిక సారథి కళాకారులు తమ ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రజలకు తెలియపరిచారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని కళాకారులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీదర్ రెడ్డి,ఉపాధ్యక్షులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.



## శుభాకాంక్షలు తెలిపిన మనోహర్ రెడ్డి

**సూర్య, వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నియోజక వర్గంలోని పల్లిమక్త కు చెందిన రహీం కు కుమారుడు, లాలపల్లె కు చెందిన మహేష్ కు కూతురు జన్మించగా వారి ఇరువురికీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.




## ట్రస్ట్ అధ్వర్యంలో రోగులకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ

**సూర్య, వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో తిప్పాపురం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు యామ రాజమల్లు 3 వ వర్ధంతిని పురస్కరించు కొని వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో సోమవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో, అమృత నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకేట్లను అందించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్,పాత సంతోష్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్,పసుల శ్రీనివాస్, మీడియా మిత్రులు మహమ్మద్ రసూల్,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న మోడీ సభను విజయవంతం చేద్దాం..

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 8న వేములవాడకు ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్ అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్బు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో తూళ్ళ వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీకి మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం రావాలని ప్రతిపక్ష పార్టీల వాళ్లు కూడా కోరుకుంటున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డదారిలో అధికరణలోకి రావాలని ప్రయత్నిస్తుందని,కులాల పేరిట రిజర్వేషన్ల పేరిట రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎన్ని రాజకీయాలు చేసినా దేశం మొత్తం మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని ఈ నేపథ్యంలో ఈనెల 8న వేముల వాడ పట్టణానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నిమిత్తం వస్తున్నారని ప్రతి కార్యకర్త ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరి భాస్కర్,శీలం రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్,పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సదానందం, కోడం శ్రీనివాస్, చొప్పదండి శ్రీనివాస్, పంపరీ అర్జున్, అంకారపు రాజు,సుంకోజు రమేష్ చారి, మోర రవి, తాటిపాముల సత్యం,గుడ్ల విష్ణు,కోడం రవి తదితరులు పాల్గొన్నారు.



## ఈజీఎస్ కూలీలకు బొట్టుపెట్టి డప్పు చప్పులతో అవగాహన..

**- ఏపీ డి నరసింహులు..**

**సూర్య బోయినపల్లి**
బోయినపల్లి మండలం మానువాడ గ్రామంలో సోమవారం ఏపీ డి నరసింహులు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలను ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి డప్పు చప్పులతో ఉపాధి హామీ పనిపై అవగాహన కల్పించారు. ముంపు గ్రామమైన మానువాడలో తక్కువ శాతం ఉపాధి హామీ కూలీలు పనిలో పాల్గొంటున్నారని. ప్రతి ఒక్కరూ కార్డు ఉన్న లేబరు 100 రోజులు పూర్తి చేసుకొని ఉపాధి పొందవలెనని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో సబిత, పంచాయతీ సెక్రటరీ రాజశ్రీ ,ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో డ్రోన్ల వినియోగం నిషేధం

**- మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసు శాఖవారి హెచ్చరిక జారీ**

**- వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి**



**సూర్య, వేములవాడ**
దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో 06-05-2024(సోమవారం) నుండి తేదీ:08-05-2024(బుధవారం) వరకు 3 రోజుల పాటు వేములవాడ పట్టణ పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించడం జరిగిందని,కావున ఎవరు కూడా 3 రోజుల పాటు డ్రోన్లు వినియోగించకూడదని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డ్రోన్లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి వెల్లడించారు.

## దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ఏరియా ఆస్పత్రి సిబ్బంది**

**సూర్య, వేములవాడ**
ఆదివారం జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిపై కొంతమంది విధులకు ఆటంకం కలిగించి, వైద్యులపై దాడి చేసిన నేపథ్యంలో దాడికి నిరసనగా సోమవారం వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి,నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులపై సజీవ దహనానికి ప్రయత్నం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో మెడికల్ సూపరింటెండెంట్ రేగులపాటి మహేష్ రావు,వైద్యులు తిరుపతి, సంతోష్ చారి,అనిల్ కుమార్,సుభాషిణి,తదితర పలువురు వైద్యులు ఉన్నారు.



# ఆస్తమాను అశ్రద్ధ చేయొద్దు

**- పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సురేంద్ర బాబు**



**సూర్య, ఎల్లారెడ్డిపేట**
ఆస్తమా లేదా ఉబ్బసం చాలా మందిని బాధించే ఆరోగ్య సమస్య. ఇది ప్రాణాంతకం కాకపోయినా, తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుంది. వ్యాధి ప్రారంభంలోనే గుర్తిస్తే తీవ్రతను చాలావరకూ తగ్గించటానికి మందులు ఉన్నాయని, దీర్ఘకాలంగా ఇబ్బందులకు గురిచేసే ఈ వ్యాధిని అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య చికిత్సతో అదుపులో పెట్టుకుని వీలైనంత సాధారణ జీవనాన్ని గడపే అవకాశాలు కూడా ఉన్నాయని. వారాహి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ అధినేత, అమృత పిల్లల హాస్పిటల్ డాక్టర్ జి. సురేంద్ర బాబు అన్నారు. ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్తమా వ్యాధి కారణాలు దాని నివారణ చర్యలను ప్రజలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాంటి బయాటిక్స్, నేబులైజేషన్ ఆస్తమాకు పరిష్కారం కాదని, యాంటి బయాటిక్స్ తరచుగా ఉపయోగించడం పిల్లల ఆరోగ్యానికి మంచిది కాదని, తరచుగా నేబలైజేషన్ ఉపయోగించడం పరిష్కారం కాదని అన్నారు. ఆస్తమా సాధారణంగా ఎలర్జీతో సంబంధం కలిగి ఉంటుందని, రైనసైటిస్, సైనసైటిస్, టాన్సిల్, అడినాయిడ్ ఇలాంటి వ్యాధులకు దారి తీస్తుందని తెలిపారు. వ్యాధి తీవ్రతను బట్టి పిల్లల పెరుగుదల ప్రభావితం కావచ్చునని, పిల్లలందరూ స్వయంగా అలర్జీని అదిగమించక పోవచ్చునని, చాలామందికి సరైన చికిత్స అందడం లేదని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 30- 35% మంది పిల్లలు ఎలర్జీ రుగ్మతలతో బాధపడుతున్నారు 2025 నాటికి మరో 100 మిలియన్ల మంది ఈ వ్యాధి భారిన పడే అవకాశం ఉంది భారతదేశంలో 34 మిలియన్లకు పైగా ప్రజలు ఉపవాసం వ్యాధి కలిగి ఉన్నారని తెలిపారు. 2015లోనే మూడు లక్షల 83 వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. 100 మందిలో 5 నుండి 15 మంది ఆస్తమా బారిన పడుతున్నారని తెలిపారు. దీర్ఘకాలిక శ్వాస సంబంధిత రుగ్మతల్లో ఆస్తమా ఒక్కటి అని, వివిధ కారణాల వలన కండరాలు వాచి పోయి నాళాలు సన్నబడతాయని దీనివలన శ్వాస పీల్చడం ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. కాసేపు నడిచిన, ఏదైనా పని చేసిన ఆయసం వచ్చినట్లు అనిపించడం, గొంతులో ఈల వేసినట్లు శబ్దం రావడం, చాతి బిగిసుకుపోయినట్లు అనిపించడం దీని లక్షణాలుగా చెప్పవచ్చన్నారు. చర్మవ్యాధులు ఉన్న చిన్నారుల్లో, తల్లిదండ్రులకు ఆస్తమా ఉంటే పిల్లలకు వచ్చే అవకాశం ఉందన్నారు. ధూమపానం, మద్యపానం, వాయు కాలుష్యం, రసాయనాల వాసన పీల్చడం వలన కూడా ఆస్తమా వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎక్స్రే లో ఆస్తమా గురించి కచ్చితంగా నిర్ధారించలేమని అన్నారు. ఏదైనా ఆహార పదార్థం తిన్న సందర్భంలో పదే పదే ఆయాసం వస్తే దాని మానేయాలన్నారు. చల్లని గాలిలో తిరగకూడదనీ, వర్షంలో తడవకూడదని, మనసుని ప్రశాంతంగా ఉండనివ్వాలి తెలిపారు. ఆహారంలో ఎక్కువగా పాలకూర, ఉల్లి, ఆరెంజ్, యాపిల్ లు తినడం వలన ఊపిరితిత్తులను మెరుగుపరుస్తాయని తెలిపారు. ఆస్తమా లక్షణాలు తీవ్రంగా ఉన్నప్పుడు కొన్నిసార్లు స్టెరాయిడ్స్ వాడాల్సి రావచ్చు అని, వైద్యుల సలహా మేరకు మాత్రమే వేసుకోవాలని సూచించారు. తగిన జాగ్రత్తలు పాటిస్తే ఆస్తమానుండి ఉపశమనం పొందవచ్చని, ఏవైనా శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**-కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**

**-ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి**

**- ఎన్నికల నిర్వహణ పై సెక్టోరియల్ అధికారులు, ఎంపిడిఓ లతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**సూర్య రాజన్న సిరిసిల్ల**

లోక్ సభ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, మే 13న పోలింగ్ సజావుగా జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల పోలింగ్ కు తీసుకోవాల్సిన చర్యలపై సెక్టోరియల్ అధికారులు, ఎంపిడిఓలతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ మే 13న లోక్ సభ పోలింగ్ కు సరిగ్గా వారం రోజుల గడువు మాత్రమే ఉందని , ఓటర్ జాబితా ప్రకారం ప్రతి ఓటర్ కు బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలని, గ్రామాలలో ఇటీవల కాలంలో మరణించిన వారి వివరాలు పంచాయతీ కార్యదర్శి ద్వారా సేకరించి ఓటరు జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎంపిడిఓ పరిశీలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తప్పనిసరిగా త్రాగు నీరు , టాయిలెట్లు, నీడ కల్పించేలా టెంట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో అధికంగా ప్రభుత్వ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలు ఉన్నం దున, అమ్మ అభివృద్ధి కమిటీల ద్వారా చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్ల అభివృద్ధి పనులు పోలింగ్ కంటే ముందే ముగిసేలా కార్యాచరణ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పోలింగ్ నేపథ్యంలో ఎంపిడిఓ లకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరుగుతుందని, వీటిని వినియోగించుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తప్పనిసరిగా కూలర్ ఏర్పాటు చేయాలని అన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ లలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల, రిసెప్షన్ కేంద్రాల వద్ద సంబంధిత పోలింగ్ బృందాలకు సరైన పోలింగ్ సామాగ్రి చేరే విధంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ కేంద్రాల పోలింగ్ సామాగ్రి తరలించేందుకు అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, అదేవిధంగా పోలింగ్ సిబ్బంది, బూత్ స్థాయి అధికారి వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సకాలంలో ప్రారంభించాలని, ముందుగానే మాక్ పోల్ పూర్తి చేయాలని, ప్రతి 2 గంటలకు పోలింగ్ వివరాలు రిపోర్ట్ చేయాలని అన్నారు.మొదటి 2 గంటల పోలింగ్ అత్యంత కీలకమని, అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఈవిఎం యంత్రాల మాక్ పోల్ చేసిన తర్వాత తప్పనిసరిగా సి.ఆర్.సి చేయాలని, ఈవిఎం మరమ్మత్తు గురైతే వెంటనే సెక్టార్ అధికారులు దృష్టికి తీసుకొని రావాలని, రిజర్వ్ ఈవీఎంల నుంచి మరో ఈవిఎం యంత్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.పోలింగ్ ముగిసిన తర్వాత 17సి రిజిస్టర్, ఫారం పై పోలింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సహాయ రిటర్నింగ్ అధికారి పూజారి గౌతమి, ఆర్డీవో రమేష్, సెక్టార్ అధికారులు, సీపీఓ శ్రీనివాసాచారి, ఎం.పి.డి.ఓ లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, ఏఓ రాంరెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల పై దాడులు అవివేకం

**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**సూర్య, సెంటినరీ కాలనీ**

తమ పార్టీ నాయకులు కార్యకర్తల పై దాడులు చేయడం అవివేకమని, రాజకీయంగా ఎదుర్కొలేని దుష్ట శక్తులు ఈ చర్యలకు పాల్పడుతున్నారని, కార్యకర్తలు సంమనయం పాటించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల రామగిరి మండలంలోని బేగంపేట లో గుండా మూకలు దాడి చేయగా గాయపడిన ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుర్ర పద్మ భర్త శంకర్ గౌడ్ ను సోమవారం కేటీఆర్ హైదరాబాద్ కు పిలుపించుకొని ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెలుసుకొని ఆయన కు ధైర్యం చెప్పారు. బేగంపేట గ్రామంలో ఉద్యమ కాలం నుంచి బీఆర్ఎస్ లో క్రియాశీలకంగా పని చేస్తున్న తమ నాయకుడు శంకర్ గౌడ్ కు ప్రజల ఆదరణ సంపూర్ణ మద్దతు ఉందన్నారు. ఆయన భార్య ఒకేసారి ఎంపీటీసీ గా రెండవ పిదప సర్పంచ్ గా ఎన్నికైనట్లు తెలిపారు. పదేళ్లు గా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న క్రమంలో వారి ఎదుగుదలను ఓర్వలేక వారిపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎన్నికల్లో పోటీ చేసి గెలవలేని అరాచక వాదులు తమ నాయకులు కార్యకర్తల పై దాడులకు ఉసిగొలపుతున్నారని దాడులు చేసిన వారిని ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం చర్యలు చేపట్టగలమన్నారు. దాడుల పట్ల ఎవరు భయపడాల్సిన అవసరం లేదని తమ పార్టీ ఆధ్వర్యంలో లీగల్ సెల్ ఏర్పాటు చేసామని ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే సెల్ కు తెలపాలని అన్నారు. తమ అధినేత కేటీఆర్ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నప్పటికీ నన్ను తన దగ్గరకు పిలిచి మనోధైర్యం కల్పించడం పట్ల శంకర్ గౌడ్ కేటీఆర్ కు మాజీ మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మద్యం మత్తులో బ్రాండీ షాప్ పర్మిట్ రూములో గొడవ

**- రెండు వందల రూపాయల కోసం మద్యం తాగే వద్ద గొడవ - గొడవను ఆపేందుకు ప్రయత్నించిన వ్యక్తి మెడకు తీవ్రగాయం**



**సూర్య ముత్తారం**

ముత్తారం మండల కేంద్రంలోని ఓ వైన్ షాపులో మద్యం సేవించి మద్యం మత్తులో రెండు వందల కోసం గ్రామానికి చెందిన మారం మల్లారెడ్డి, పింగిలి ప్రభాకర్ రెడ్డి ఇరువురు గొడవ పడ్డారు. క్రమేపి గొడవ తీవ్రమై బీరు సీసాలు పగలగొట్టుకుని ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా కేశనపల్లి గ్రామానికి చెందిన ఎండి షరీఫ్ వారిని ఆపే ప్రయత్నం చేయగా పగల కొట్టిన సీసా షరీఫ్ మెడలో గుచ్చుకుంది. దీంతో తీవ్ర రక్తస్రావంతో ఉన్న అతనిని చూసి స్థానికులు 108లో పెద్దపల్లి కి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఉన్నత వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించినట్టు సమాచారం బాధితుని పరిస్థితి విషమంగా ఉందని సమాచారం మారుమూల ప్రాంతాలలో బ్రాండ్ షాపు వెనకాల పర్మిట్ రూములకు పర్మిషన్లు ఇవ్వగా పర్మిషన్ ఇచ్చిన రూములలో ఇలా చాలాసార్లు గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఇది ఇలా ఉండగా గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు అమ్ముతుండగా బెల్ట్ షాపులలో కూడా గొడవలు జరిగి ప్రాణాపాయ స్థితికి కూడా వస్తున్నాయి. దీనిపైన ఎక్సైజ్ సీఐని వివరణ కోరగా బెల్టు షాపులు బ్రాండ్ షాపు వెనకాల పర్మిట్ రూములకు ప్రభుత్వమే పర్మిషన్లు ఇచ్చిందని దానికి మేము ఏం చేయలేమని దాటావేసే ధోరణిగా మాట్లాడారు. గ్రామాలలోని మహిళలు యువకులు బ్రాండ్ షాప్ వెనకాల పర్మిట్ రూములు ఇవ్వవద్దని అదేవిధంగా బెల్టు షాపులకు పర్మిషన్ ఇవ్వవద్దని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్పందించి పర్మిట్ రూముల పైన బెల్ట్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కమీషనరేట్ వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



లోకసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ వెలువడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం , ఇతర వస్తువులు రవాణా చేసే చర్యలు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ తెలిపారు. పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు కమీషనరేట్ వ్యాప్తంగా కరీంనగర్ వన్ టౌన్ , టూ టౌన్ , త్రీ టౌన్ పరిధిల్లోని బస్ స్టాండ్ ఏరియా, కమాన్ చౌరస్తా , మంచిర్యాల చౌరస్తా, గీతాభవన్ చౌరస్తా, బైపాస్ ఎన్టీఆర్ చౌరస్తా తో పాటుగా జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల వారీగా పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహన తనిఖీలతోపాటుగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు సైతం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని , ఉల్లంఘించి పట్టుబడిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని తెలిపారు.



## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

**సూర్య జగిత్యాల**

లోకసభ ఎన్నికల నేపథ్యంలో ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, నైతిక బాధ్యతతో ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరు ఓటు వేసే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న 1430 మంది ఓటర్లకు గాను ఇప్పటి వరకు సుమారు 660 మంది తమ ఓటుహక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ తహశీల్దార్ రామ్ మోహన్, తదితరులు ఉన్నారు.--

## కరీంనగర్ వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో నగదు స్వాధీనం

**- కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 5,32,000 రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని గల సుభాష్ నగర్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో కరీంనగర్ తీగలగుట్టపల్లికి చెందిన వోడ్నాల రవీందర్ (54) నుండి 3,32,000/- స్వాధీన పరుచుకోగా,కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని వావిలాలపల్లి ట్రినిటీ గర్ల్స్ జూనియర్ కళాశాల వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ గౌతమి నగర్ కు చెందిన పింగిలి విష్ణువర్ధన్ రెడ్డి (31) నుండి 2,00,000/- రూపాయలు పట్టుబడగా మొత్తం డబ్బును స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.